# కర్నూలు | నంద్యాల
# వార్త

2 మే , 2024 గురువారం పేజీలు 4


## వైసీపీ ఫ్యాన్ రెక్కలు ఊడటం.. ఖాయం..!

**- వైసీపీ నుండి టిడిపిలోకి భారీగా చేరికలు : టీజీ భరత్**



**కర్నూలు న్యూసిటీ, మే 1, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో వైసీపీ ఫ్యాన్ రెక్కలు ఊడిపోనున్నాయని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని ఆయన కార్యాలయంలో ఐదవ వార్డు చిత్తారివీధికి చెందిన శేఖర్, రాము, మహాబూబ్, జోహారాపురం మాబుసుభాని కాలనీకి చెందిన అల్లా బకాష్, లతీఫ్, వలి, మాలగేరికి చెందిన మాదవస్వామి, పాండు, యేసు, 6వ వార్డు కమేల ప్రాంతానికి చెందిన మహిళలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. టీజీ భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కర్నూలులో వైసీపీ నేతలందరు టిడిపిలోకి వచ్చేస్తున్నారన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో వైసీపీ చేసింది ఏమిలేదన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో ఆపార్టీకి ఓటమి ఖాయమన్నారు. ప్రజలందరు వైసీపీ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. కర్నూలులో ఏ ప్రాంతానికి వెళ్లినా సమస్యలే ఉన్నాయని పేర్కొన్నారు. సరైన వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిపాలన సాగిస్తారన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లో ఉంటున్న తనను ఈసారి ఎన్నికల్లో గెలిపించి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. కేవలం ఎన్నికల ముందు తమను ముస్లింలకు దూరం చేసేందుకు వైసీపీ నేతలు కుట్రలు పడుతున్నట్లు చెప్పారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి సైకిల్ గుర్తుకు ఓటు వేయించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు, మోహన్, వెంకటేశ్వర్లు గౌడ్, మహాబూబ్ బాష, లలితమ్మ, విజయలక్ష్మి, రాజేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్టులను ఆకస్మికంగా..
## తనీఖీ చేసిన కలెక్టరు..!

**నంద్యాల, మే 1,ప్రభాతవార్తప్రతినిధి**

సార్వత్రిక ఎన్నికల్లో బాగంగా జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టులను ఏరా ్పటు చేయడం జరిగింది.వాటిని బుధవారం జిల్లా కలెక్టరు కె.శ్రీనివాసులు అకస్మికంగా తనికీ చేపట్టారు. నంద్యాల వద్ద ఉన్న గాజులపల్లె మెట్ట,అయ్యలూరు మెట్ట క్రాస్, రోడ్ వద్ద ఉన్న చెక్ పోస్టులను కలెక్టరు శ్రీనివాసులు బుదవారం మద్యహ్నము ఉన్నటుండి తనికీ చేశారు. ఈసందర ్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లా సరిహద్దు చెక్ పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణంగా తనికీలు చేయాలని చెప్పారు. అలాగే ఇంత వరకు చెక్ చేసిన వివరాలను చూపాలని కోరడంతో వారు రికార్డులను చూపించారు. ముఖ్యంగా తనికీ సమయంల్లో సిబ్బంది చాలా అప్రమత్తంగా వ్యవహరించడముతో పాటు వాహనాలను క్షుణంగా చెక్ చేయాలని అక్రమ మద్యం, అక్రమ నగదు, రవాణాలను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి నగదు, మద్యం ఇతర విలువైన వస్తువులు తీసుకుని వెల్లుతున్నట్లు సమాచారము వుంటే సంబందిత అదికారులు లేదా సంబందిత పోలీసు స్టేషన్ వారికి సమాచారము అందించాలని సూచించారు. చెక్ పోస్టుల వద్ద న్తియం అ్నపమత్తంగా ఉంటూ జాగ్రత్తగా విధులు నిర్వర్థించాలని కలెక్టరు సిబ్బందిని అదేశించారు.



# మళ్లీ పెన్షన్.. టెన్షన్..!

- పింఛన్లు వారి బ్యాంకు ఖాతాల్లోనే..
- పెన్షన్‌దారుల్లో 70శాతం వయోవృద్ధులే..
- ఇంటికే వచ్చి ఇవ్వాలంటున్న అవ్వా, తాతలు..
- ఎండలో బ్యాంకుల చుట్టూ తిరగలేమంటున్న వృద్ధులు..



**కోసిగి, ప్రభాతవార్త :**

"వయో వృద్ధులకు మళ్లీ పెన్షన్‌పై టెన్షన్ మొదలైంది.. ఈ పింఛన్‌దారుల్లో 65 శాతానికి పైగా 70 ఏళ్లు పైబడిన వారే.. 80 ఏళ్లు దాటి కదల్లేని స్థితిలో ఉన్నవారు 15 శాతం వరకు ఉంటారు.. వీరు మండుటెండల్లో బ్యాంకులకు వెళ్లి సొమ్ము తీసుకోగలరా.. క్యూలో నిలబడగలరా.. ఎక్కువ మంది వృద్ధుల ఖాతాల్లో మైనస్ బ్యాలెన్సు ఉందట.. మళ్లీ ఖాతాలను పునరుద్ధరించుకోక తప్పదు.. ఇలా బ్యాంకుల్లో ఒక్కొక్కరికి ఒక్కో సమస్య నెలకుంది.. ఇప్పటి వరకు ఇంటి వద్దకే వచ్చిన పింఛన్ సొమ్ము ఈ నెల రాదని తెలిసి పండుటాకులు పరిపరి విధాలుగా ఆందోళన చెందుతున్నారు.. ఎండలో బ్యాంకుల చుట్టూ తిరగలేమని మధన పడుతున్నారు.. దీనికి తోడు మే 1వ తేదిన బ్యాంకులు సెలవులు ఉండడంతో రెండో తేది గురువారం నుంచి బ్యాంకుల వద్ద ఉదయం నుండే పడిగాపులు పడక తప్పదని వృద్ధులు ఆవేదన చెందుతున్నారు..ఇక ఖాతాలు లేని వారికి నేరుగా ఇంటి వద్దే పింఛన్ ఇవ్వనున్నారు.. కానీ ఇప్పటికే సచివాలయాల చుట్టూ తిరుగలేక చతికిల పడుతున్న వృద్ధుల పాట్లు ఏ విధంగా ఉండనున్నాయో"..

జిల్లాలో సామాజిక పింఛన్ దారులకు మళ్లీ పెన్షన్ టెన్షన్ మొదలైంది.. గత నెల పెన్షన్ తీసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడిన వయో వృద్ధులు మళ్లీ ఇప్పుడు మరోసారి ఆందోళన పడుతున్నారు..గురువారం నుంచి మళ్లీ పెన్షన్లు పంపిణీ చేసేం దుకు అధికారులు రంగం సిద్ధం చేసుకున్నారు.. ఈ నెల పెన్షన్ లు వృద్ధుల బ్యాంకు ఖాతాలో జమ చేసారు.. బ్యాంకు ఖాతా లేని వారికి మాత్రమే ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేస్తామని అధికారులు ప్రకటిం చారు.. ఎన్నికల సమయంలో వృద్ధులకు, వితంతు మహిళలకు, వికలాంగు లకు పింఛన్ పంపిణీ విషయంలో ఎన్నికల నియమావళి సందర్భంగా ఎన్నికల సంఘం వాలంటీర్లతో పంపిణి చేయించ వద్దని కొన్ని మార్గదర్శకాలు రాష్ట్రానికి పంపింది.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏప్రిల్ నెల నుంచి వాలంటీర్లతో కాకుండా సచివాలయ ఉద్యోగులు పింఛన్ పంపిణీ చేసారు.. అధికారులు ఇంకో అడుగు ముందుకువేసి మే నెల పింఛన్ వారి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటన విడుదల చేసారు..దీంతో పింఛన్ సొమ్ము బ్యాంకు ఖాతాలో జమ చేయడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి..

• వివరాలు 2లో

## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే.. అట్టివారిపై..
## కఠిన చర్యలు తప్పవు

**– జిల్లా కలెక్టర్ సృజన**



**ఆలూరు,మే 1,ప్రభాతవార్త :**

త్వరలో జరుగనున్న ఎన్నికల విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సృజన హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని మోడల్ స్కూల్‌లో నిర్వహించిన పిఓ,ఓపిఓల శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఎన్నికల నియమ,నిబంధనలు తప్పనిసరిగా పాటించాల న్నారు. ప్రతిఒక్కరు తమ విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారుల సమిష్టి కృషితో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఓ రామునా యక్,తహశీల్దార్ చంద్రశేఖర్,పాల్గొన్నారు.

## ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే పోలీసుల కవాతు

**– జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి**

**వెలుగోడు,మే 1,ప్రభాతవార్త:**

ప్రశాంతమైన ప్రజలు నిర్భయంగా తమ ఓటు హాక్కును వినియోగించుకునేందకు భరోసా కల్పించేందుకు పోలీసుల కవాతు నిర్వహించడం జరిగిందని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలో ఎస్పీ, రఘువీర్‌రెడ్డి, ఆత్మకూరు డి.యస్పీ.ఏ. శ్రీనువాసరావు సాయుధ బలగాలతో కవాతు చేశారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతు ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హాక్కును స్వేచ్ఛగా వినియోగించుకొనుటకు ఎలాంటి భయాంధోళనకు గురి కాకుండా నిర్భ యంగా, ఎన్నికల సంఘం నిర్ధేశించిన మాం ్గదర్శకాలకు అనుగుణంగా తమ ఓటు హాక్కును పొందాలని ఆయన తెలిపారు. సోషెల్ మీడి యాలో పోష్టింగులు, తప్పుడు సమాచారాలు ఇవ్వ రాదని, అతిక్రమించి ఎవరిమీదనైన వివాదస్పద పోష్టింగులు పెడితే అడ్మిన్ భాధ్యులు అవుతారని కేసులు నమోదు చేయబడుతాయని ఎస్పీ హెచ్చరించారు. ఆత్మకూరు సి.ఐ.లు. ఎస్సైలు, కేం ద్ర బలగాల అధికారులు పాల్గొన్నారు.



## నేడు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు



**నంద్యాల విద్య, మే 1, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్‌లో గురు, శు క్రవారాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వాతావరణశాఖాధికారులు తెలుపుతున్నారు. గతంలో వేసవి కాలంలో ఏప్రిల్ నెలలో 46 డిగ్రీలు నమోదు కావడమే అరుదు. కానీ నంద్యాల జిల్లాలోని గోస్పాడు మండలంలో 46.3 డిగ్రీలు, కర్నూలు జిల్లాలోని జి శింగరంలో గరిష్టంగా 46.4 డిగ్రీలు నమోదుకావడం ప్రజలు భయాందోళన చెందుతున్నారు. దాదాపు 15 జిల్లాల్లో ఉష్ణోత్రలు 45 డిగ్రీలకు పైగా నమోదు అయ్యాయి. రాష్ట్రంలోని 216 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలుపుతుంది. ఈఎండలు ఇంకాస్త ఎక్కువ అయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ తెలుపు తుంది. ఇంతకాలం రాయలసీమ జిల్లాల్లో ఉండే ఎండలు కోస్తాం ధ్ర జిల్లాల్లో కూడ ఎక్కువ అయ్యాయి. తిరుపతి, కర్నూలు, నంద్యాల, అనంతపురం, వైఎస్సార్ కడప, నెల్లూరు. ప్రకాశం, పల్నాడు, ఎన్‌టిఆర్ జిల్లాల్లో అధిక ఎండలు ఉన్నాయి. ఈ ఎండల దాటికి వృద్ధులు, మహిళలు, ఎక్కువగా తిరగకూడదని అధికారులు తెలుపుతున్నారు. వడదెబ్బ తగలకుండా చర్యలు తీసుకోవాలని అయా జిల్లాల కలెక్టర్లకు అధికారులు అదేశాలు జారీచేశారు.

## జిల్లాలో 46 యూపి స్కూళ్ళను హైస్కూల్స్‌గా మార్పు

**– ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**

**నంద్యాల విద్య, మే 1, ప్రభాతవార్త:**

ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 46 ప్రాధమికోన్నత పాఠశాలలను హైస్కూల్స్‌కు మార్పుచేస్తు ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వుల మేరకు నిబంధనలు పాటించాలని ప్రభుత్వం అదేశాలు జారీచేసింది. ఈమేరకు కర్నూలు జిల్లాలోని గోనెగండ్లలో మర్రివీడు యూపి, పత్తికొండలోని చక్రాల, ఆధోనిలోని జనేకల్, చిప్పగిరి మండలంలోని నగరడోన, కృష్ణగిరిలోని తోగర్చేడు,యర్రగుడి, మంత్రాలయంలోని సుంకేశ్వరి,రాచుమర్రి, చెన్నహాళి గ్రామాల్లో ఆధోనిలోని హానవళు, ఎమ్మిగనూరులో ఎస్ నాగులాపురం, టిఎస్ అల్లాకుడ్లూరు, కె తిమ్మాపురం గ్రామాల్లో ఆధోనిలోని బస్సాపురం, ఇస్వీ, దిబ్బనకళ్, నాగనంతన హాలి, బైసిగిరి, పెండేకళ్,కాపాటి, కుప్పగళ్ పాఠశాలలను, కౌతాళం మండలంలోని శూలకేరి, మల్లానహాత్తి, కాత్రికి యూపి స్కూల్స్‌ను కోసగిలోని జంబులదిన్నె, చిరతనకల్, గోనేగండ్ల మండలం గంజిహాళ్లి, కల్లూరు మండలంలో ఐజిబిసి కాలనీ, ముజుఫర్‌నగర్, కొంగనపాడు గ్రామాల్లో, అస్పరి మండలం బనవన్నూరు. పాములపాడు మండలంలో ఇస్కాల,పెద్దకడబూరు మండలంలో అంబదహాల్, అనుమాపురం పాఠశాలను, నందవరం మండలంలో సోమలగూడూరు, హాలహర్వి యూపి స్కూల్స్‌ను, బేతంచెర్ల మండలంలో కొలుముల పల్లి, బుగ్గానపల్లి యూపిస్కూల్స్‌ను హోలగుంద మండలంలో కోగిల తోట, తుగ్గిలి మండలంలోని ముక్కెళ్ళ, పత్తికొండ మండలంలో దూదికొండ,పులికొండ గ్రామాలను, నంద్యాల మండలంలోని పొన్నాపురం, ఆళ్లగడ్డ మండలంలో బాచేపల్లి, చాగలమర్రి మండలంలోని గొడిగనూరు గ్రామాల్లో వున్న యూపి స్కూళ్ళను హైస్కూళ్ళుగా మార్చుతూ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ అదేశాలను అమలుచేయాలని ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి కె శ్యామేల్ ఉత్తర్వులు జారీచేశారు.

## ప్రచారం చేయకుండ వెళ్ళిపోయిన కోట్ల..!

**పెద్దపూజర్లలో టిడిపి వర్గాల మధ్య దాడులు....**

**ప్యాపిలి మే1ప్రభాతవార్త:**

టిడిపికి కంచుకోటగా ఉన్న ప్యాపిలి మండలంలోని గ్రామాలలో నాయకుల మధ్య అదిపత్య పోరు గోడవలకు దారి తీస్తున్నాయి. మండలంలో మొదటి నుండి కోట్ల, కెయి వర్గీయుల మధ్య వర్గపోరు కోనసాగుతోంది. రెండు కుటుంబాలు కలిసి రాజకీయాలు చేస్తుంటే గ్రామ స్థాయిలో మాత్రం నాయకులు రెండుగా చీలిపోయి ఘర్షణలకు దిగుతున్నారు. మండలంలోని టిడిపిలో మూడు ముక్కలాట వల్ల ఎవ్వరు ఎవ్వరికి తీసిపోని విధంగా అధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. అందులో భాగంగా మండలంలోని పెద్దపూజర్ల గ్రామంలో టిడిపి అభ్యర్ధి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి ప్రచారం నిర్వహిస్తున్న సమయంలోనే రెండు వర్గాల మధ్య వివాదం పెరిగి పరస్పరం రాళ్ళు, కట్టెలతో దాడులు చేసుకున్నారు. గ్రామంలో కోట్ల ప్రచారం చేస్తుండగా ఎస్సీ కాలనీ వద్ద టిడిపికి చెందిన ఓబులేష్ కోట్లకు పూలమాల వేశారు. అతనిని గ్రామానికి చెందిన ప్రసాదరెడ్డి ప్రచారరథం దిగమని కోరడంతో వివాదం ముదిరి వాదోపవాదాలకు దారి తీసింది. దీనితో ఓబులేష్‌కు చెందిన మరికొంత ప్రసాదరెడ్డిపై రాళ్ళతో, కట్టెలతో దాడికి పాల్పడ్డారు. దీనితో ప్రసాదరెడ్డి వర్గానికి చెందిన హోసూరు రంగారెడ్డి, సత్యంరెడ్డి, సూర్యచంద్ర అనే వ్యక్తులు గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అంతకు మునుపు చిన్నపూజర్లలో కూడ టిడిపి నాయకులు రమేష్‌గౌడు, తూర్పు లింగారెడ్డిల మధ్య కోట్ల రాజీ కుదిర్చారు. మూడు రోజుల క్రితం ప్రసాదరెడ్డిని బూత్ ఇన్‌చార్జ్ నియమకాన్ని వ్యతిరేకించిన ప్రత్యర్థులు కుర్చీలతో దాడులు చేశారు. ఆ సంఘటన మరువక మునుపే కోట్ల సమక్షంలోనే రెండు వర్గాలు పరస్పరం దాడులు చేసుకోవడంతో ప్రచారం చేయకుండనే టిడిపి అభ్యర్థి వెళ్ళిపోయారు. గ్రామంలో టిడిపి వర్గీయుల మధ్య ఘర్షణ జరగడంతో పోలీసు అధికారులు గ్రామంలో పోలీసు పికెటింగ్‌ను పెట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. గ్రామాలలో టిడిపిలో నెలకోన ్న వర్గపోరు తమ కొంప ముంచుతుందనే అందోళనలో కోట్ల ఉన్నట్లు తెలిసింది. ప్యాపిలి మండలంలోని గ్రామాలలో ముందుగా రెండు వర్గాలకు చెందిన నాయకుల మధ్య సమన్వయం కుదిరితేనే సైకిల్ గట్టు ఎక్కుతుందని అంచనా వేస్తున్నారు. పైకి పకపకలు..లోపల కుమ్ములాటలు అన్న



విధంగా టిడిపి నాయకులు వ్యవహరిస్తున్నారని చెప్పవచ్చు. టిడిపి అధినేత చంద్రబాబు నచ్చచెప్పినా నాయకులు పెడచెవిన పెట్టి అధిపత్యం కోసం దాడులకు దిగడం పచ్చపార్టీకి నష్టం కలిగించే ప్రమాదం ఉంది. ఇప్పటికైన టిడిపి అగ్రనేతలు స్పందించి స్థానిక నేతల మధ్య సయోధ్యను కుదిర్చాలని లేని పక్షంలో పచ్చనేతలకు పరాజయం తప్పదని సైకిల్ శ్రేణులు సెలవిస్తున్నారు. గ్రామంలో జరిగిన దాడులపై విచారిస్తున్నామని పోలీసు అధికారులు తెలిపారు.

## సరిహద్దులో వాహనాల తనీఖీలు ముమ్మరం - సిఐ లక్ష్మినారాయణ

: ఆత్మకూరు చెక్‌పోస్టుల దగ్గర వాహనాల తీనీఖీలు
: ఓటర్లను ప్రభావితం చేస్తే కఠినమైన చర్యలు

**ఆత్మకూరు మే1,ప్రభాతవార్త:**

ఎన్నికల నిబందనలు ఉల్లంఘన చేస్తే చర్యలు తీసుకోక తప్పదని ఆత్మకూరు అర్బన్ సిఐ లక్ష్మినారాయణ, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డిలు పేర్కొన్నారు. పట్టణంలోని చెక్‌పోస్టుల దగ్గర వాహనాలను తనీఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ అధికారి



శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సరిహద్దులో ప్రతి రోజు వాహనాల తనీఖీలు ముమ్మరంగా కొనసాగిస్తామని వివరించారు. అక్రమ రవాణ ద్వారా తరలి వెళ్తున్న మద్యం, డబ్బును అరికట్టే విదంగా పోలీసుశాఖ పనిచేస్తుందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ఓటర్లను ప్రభావితం చేసే విదంగా చూస్తున్న వారిపై పోలీసుశాఖ ప్రత్యేక నిఘా ఉంచిందని గుర్తుచేశారు. ప్రస్తుతం పట్టణంలోని నంద్యాల టర్నింగ్ పారెస్టు చెక్‌పోస్టు సంగమేశ్వర సర్కిల్‌తో పాటు పలు ముఖ్యమైన సరిహద్దులో పోలీసులు వాహనాలు తనీఖీలు ముమ్మరంగా కొనసాగించడం జరుగుతుందని తెలియజేశారు.

## ముస్లీం మైనార్టిల సంక్షేమం కోసం 50ఏళ్లకే పించను-బిసి

: ముస్లీం కార్పరేషన్ తిరిగి పునరుద్దరణ
: సైకో మేనిఫెస్టో అట్టర్ ప్లాప్..!
: మా వెంటనే అన్ని వర్గాల ఓటర్లు
: ఫ్యాన్ లెక్కలు విరిగాయి
: ఇక వార్ ఒన్‌సైడే
: నవాబుల కోటలో పసుపు జెండా ఎగురవేస్తాం

**నంద్యాల, మే 1,ప్రభాతవార్తప్రతినిధి:**

రాష్ట్రంలో తెలుగు దేశం పార్టి అదికారం చేపట్టిన వెంటనే బిసిలతో పాటు ముస్లీంలకు కూడా 50 ఏళ్లకే పి ంచను సౌకర్యము కల్పిస్తామని మాజీ యంయల్ఎ బిసి జనార్ధనరెడ్డి అన్నారు. బుదవారం అయన ప్రబాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ.. కూటమి ముస్లీంలకు దూరం చేయాలని వైసిపి ఎన్నో కుట్రలు కుతంత్రాలు పన్నిందని చెప్పారు. అయితే మా పార్టి వారి కుట్రలను భగ్నం చేస్తు మా నాయకుడు ముస్లీం సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామని ప్రకటించారని చెప్పారు. వైసిపి నాయకులు ముస్లీంలను దగా చేశారు. కాని మేము వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి గతంలో ఏమి ఇస్తున్నామో వాటి అన్నింటిని ఇస్తునే అదనంగా 50 ఏళ్లకే పించను సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. అలాగే ఈద్గాలకు ఖబరస్తాన్ స్థలాలు కూడా కేటాయించడం జరుగుతుందని చెప్పారు. నూర్ బాషా కార్పరేషన్ కోసం ఏటా రూ 100కోట్లు బర్జెట్‌లో కేటాయించడం జరుగుతుందని చెప్పారు. అలాగే విజయవాడ సమీపంలో హజ్‌హౌస్ కట్టడం జరుగుతుందని చెప్పారు. అలాగే దుల్హన్ పథకాన్ని తిరిగి కొనసాగిస్తు రూ..లక్ష రూపాయలు అందించడం జరుగుతుందని చెప్పారు. అలాగే వారి స్వాన్థము విదేశీ విద్యను జగనన్న విదేశీ విద్యగా మార్చి రాజ్యాంగ నిర్మాత అంబేద్కరుని అవమాన పరచారని దానిని తిరిగి అదే పేరుతో కొనసాగిస్తామన్నారు. ఇమామ్ మౌజ్జలకు రూ 5000 వేల 10000 వేల గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హత ఉన్న ఇమామ్‌లకు ప్రభుత్వం ఖాజీలుగానియమించడము జరుగుతుందని చెప్పారు. మశీదుల నిర్వహణ కోసం ప్రతి నెల రూ 5000 రూపాయలు అర్థిక సహాయం చేస్తామన్నారు. అలాగే హజ్ యాత్రకు వెళ్లే ఒక్కోక్క ముస్లీంకు రూ లక్ష అర్థిక సహాయం చేస్తామన్నారు. అలాగే వైసిపి ప్రభుత్వం రైతులకు అండగా నిలువ లేక పోయిందని అందుకే మేము రైతు భరోసాకింద రైతులకు రూ 20000అందిస్తామన్నారు. మా పార్టితో అబివృద్ధితో కూడినదని వారిది హత్యరాజకీయలలు చేసేదన్నారు.



అలాగే మన అస్తులపై సైకో బొమ్మలు వేసి మనల్ని భయపెట్టాలని చూస్తున్నారని చెప్పారు. జగన్‌రెడ్డి పోటోను చూస్తే ప్రలకు గొడ్డలి గుర్తుకు వచ్చేలా చేస్తున్నారని చెప్పారు జగన్‌రెడ్డి లాగా మేము 10 రూపాయలు ఇచ్చి రూ 100దోచుకోమన్నారు. 2047 నాటి ఎపిలో బారత దేశంలోనే నెంబరు వన్‌గా చేయాలన్నదే మా నాయకుడి ఉద్దేశ్యమన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కాదు జగన్‌రెడ్డి ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అన్నారు. జగన్‌రెడ్డి పాలనతో దగా పడ్డ వారందరికి మా మ్యాన్‌ఫెస్టో ఎంతో లాభదాయ కరముగా ఉందని చెప్పారు. జూన్‌లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నాడని వెంటనే సియంగా తొలిసంతకం మెగా డియస్సి మీదనే ఉంటుందని చెప్పారు. అక్కచెల్లెలమ్మలకు రూ..10లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

## వడదెబ్బతో యువతి మృతి

**చాగలమర్రి, మే1, ప్రభాతవార్త:**



మండలంలోని పెద్దబోదనం గ్రామంలో వడదెబ్బతో యువతి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు పెద్దబోదనం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన రాజా, శివమ్మ దంపతుల కుమార్తె దొంక సంధ్య(22) వడదెబ్బతో, విరేచనాలు, వాంతులతో అస్వస్థతకు గురైందని కుటుంబ సభ్యులు ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందింది. ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబీకులు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు.



## మళ్లీ పెన్షన్.. టెన్షన్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కర్నూలు ఉమ్మడి జిల్లాలో సుమారు 5 లక్షల పింఛన్‌దారులకు సుమారు రూ.150 కోట్లు సొమ్మును పంచాలి.. మొత్తంగా సామాజిక పింఛన్‌లలో 15 రకాల పెన్షన్‌లు అందుకునే వారు ఉన్నారు.. వీరిలో వృద్ధాప్య పెన్షన్‌లే అగ్రభాగాన ఉన్నాయి.. పింఛన్‌దారుల్లో దాదాపు 60 శాతానికి పైగా 70 ఏళ్లు పైబడిన వారే.. వీరంతా ఎండల్లో బయటకు వెళ్లాల్సి రావడం ఇబ్బందికరమైన అంశమే.. 80 ఏళ్లు దాటి కదల్లేని స్థితిలో ఉన్న వారు 15 శాతం వరకు ఉంటారు.. వీరంతా బ్యాంకులకు వెళ్లి డబ్బును తెచ్చుకోవడం కష్టమే.. సీనియర్ సిటిజన్‌లు బ్యాంకులో అకౌంట్ ఉన్న వారు ప్రతి నెల కొంత మొత్తంలో మినిమం బ్యాలెన్సు మెయింటెనెన్సు చేయవలసి ఉండగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు కొంత మంది మినిమం బ్యాలెన్సు కూడా మెయింటెనెన్సు చేయకపోవడంతో పింఛన్‌దారుల ఖాతాల్లో మైనస్ బ్యాలెన్సులో ఉంటుంది.. మరి కొంతమందికి ఆధార్ లింకుతో ఉన్న బ్యాంకు అకౌంట్ ఎన్‌పిఏలో కూడా ఉన్నట్లు తెలుస్తోంది.. పింఛన్ డబ్బులు జమ అవ్వగానే మైనస్ బ్యాలెన్సు బ్యాంకు అధికారులు కట్ చేసుకుంటారని, ఎన్‌పిఏలో ఉన్న అకౌంట్ మళ్లీ యాక్టివేషన్ చేయించుకున్నంత వరకు డబ్బులు రావు అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. రూ.3వేలు పెన్షన్‌లో కొంత మొత్తంలో మైనస్ బ్యాలెన్సు బ్యాంకు అధికారులు కట్ చేసుకుంటే తమకు వచ్చే పెన్షన్ వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు రోజువారి అవసరాలు గడవటం చాలా కష్టంగా ఉంటుందని వాపోతున్నారు.. మినిమం బ్యాలెన్సు మెయింటెనెన్సు లేకుండా పెన్షన్‌దారులు పింఛన్‌ను డ్రా చేసుకునే అవకాశం ఉండదని బ్యాంకు సిబ్బంది తెలుపుతున్నారు.. అదే విధంగా మైనస్ బ్యాలెన్సులో ఉన్న అకౌంట్ కచ్చితంగా బ్యాంకు అధికారులు తమకు రావాల్సిన డబ్బును కట్ చేసుకుంటారని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. మరో వైపు పెన్షన్లు ఇవ్వటానికే బ్యాంకులు పనిచేయవు, అదనపు సిబ్బంది ఉండరు.. ఈ విధానం వల్ల బ్యాంకుల్లో గంటల తరబడి పడిగాపులు పడాల్సి ఉంటుంది.. అంతేకాక బ్యాంకులు పై అంతస్థులో ఉన్నట్లైయితే పైకి ఎక్కడానికి వృద్ధులు అవస్థలు పడాల్సి వస్తోంది.. మండుటెండల్లో వృద్ధులు బ్యాంకులకు వెళ్లగలరా.. పై అంతస్థుకు ఎక్కగలరా..ఒకవేళ బ్యాంకులకు వెళ్లినా క్యూలో నిలబడగలరా.. డబ్బు తీసుకునే విత్‌డ్రా ఫాంలను పూర్తి చేయగలరా.. అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.. గత నెల పెన్షన్ తీసుకోవటానికి మూడు రోజులు సమయం కూడా పట్టింది.. మండలంలో ఒకే బ్యాంకు ఉన్నట్లైయితే ఇక పరిస్థితి అగమ్యగోచరం.. గ్రామాలు, వార్డులలోని పెన్షన్‌దారులు అందరూ ఆ బ్యాంకు దగ్గరకు వెళ్లడం వల్ల రద్దీ పెరుగుతుంది.. వందల సంఖ్యలో వచ్చే వృద్ధులకు బ్యాంకులు తగిన ఏర్పాట్లు చేసే పరిస్థితి కనిపించడం లేదు.. దీనికి తోడు రెండో తేది నుంచి 5వ తేది వరకు మాత్రమే పింఛన్ పంపిణీ ఉంటుండడంతో ఆత్రుత పెరిగి వృధ్దులు అవస్థలు పడాల్సిన స్థితి ఉంటుంది.. అంతేకాక బ్యాంకులో వేసిన పెన్షన్ సొమ్మును డ్రా చేసుకోవడం కోసం తీవ్రమైన ఎండలో బ్యాంకు చుట్టూ తిరగుతూ పడిగాపులు పడాలని భయపడుతున్నారు.. భారీ ఎండలో వృద్ధులకు ఏదైనా జరగరానిది జరిగితే బాధ్యత ఎవరిదనే వాదన వినిపిస్తోంది.. బ్యాంకుల్లో కంటే సచివాలయాల్లో తీసుకుంటే మంచిదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.. అధికారులు స్పందించి బ్యాంకు ఖాతాలో మైనస్ బ్యాలెన్సు ఉన్న ఖాతాలను ఎన్‌పిఏ ఉన్న ఖాతాలను పరిశీలించి పింఛన్ సొమ్మును నేరుగా ఖాతాలో జమ చేయకుండా తమ చేతికి ఇవ్వాలని లేకపోతే సచివాలయం అధికారులు చేత పంపిణీ చేయవలసిందిగా కోరుకుంటున్నారు..

## రాయల్టీ చెక్‌పోస్ట్ హామిని ఎత్తేసిన ఎమ్మెల్యే

**– బీసీ జనార్ధన్‌రెడ్డి**

**కొలిమిగుండ్ల, మే 1, ప్రభాతవార్త:** ఎన్నికల ముందు రాయల్టీ చెక్‌పోస్టు ఎత్తివేస్తామని హామి ఇచ్చిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎన్నికల అనంతరం హామిని ఎత్తివేశారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బీసి జనార్ధన్‌రెడ్డి విమర్శించారు. బుధవారం సాయంత్రం కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లి, అబ్దులాపురం, కోరుమాన్‌పల్లి గ్రామాల్లో ప్రజాగళం కార్యక్రమాన్ని బీసీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో మెజార్టీ ఇచ్చిన గ్రామాలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అభివృద్ధి చేయకుండా విస్మరించారని ఆరోపించారు. నాపరాళ్ళ పరిశ్రమ రాయల్టీ చెక్‌పోస్ట్ హామి విస్మరించడమే కాకుండా పరిశ్రమపై అదనపు పన్నులు మోపి నాపరాయి పరిశ్రమను కష్టాల్లోకి నెట్టారని విమర్శించారు. టిడిపి అధికారం చేపడితే సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి, ఇటిక్యాల బాలిరెడ్డి, నంద్యాల రామేశ్వర్‌రెడ్డి, పులి ప్రకాష్‌రెడ్డి, కోరుమాన్‌పల్లి ఓబయ్య, విజయ్, వెంకటరామిరెడ్డి, భూపాల్, నంద్యాల నారాయణరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఉలువల నరసింహులు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యనిర్వహణాదికారిగా భూమా

**నంద్యాల, మే 1 ప్రభాతవార్త ప్రతినిధి :**



నంద్యాల తెలుగు దేశం పార్టిలో అసమత్తిని చలార్చడానికి చంద్రబాబునాయుడు మంచి అలోచన చేశారు అందులో బాగంగా నంద్యాల టికెట్టు దక్కక పోవడము అసమ్మతిగా ఉన్న భూమాను చల్లబరచేందుకు రాష్ట్ర పార్టిలో చోటు కల్పించారు. ఇందులో బాగంగా భూమా బ్రహ్మానందరెడ్డికి తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యనిర్వహణాదికారి నియమిస్తు పార్టి జాతీయ అద్యక్షలు నారా చం ద్రబాబునాయుడు ప్రకటించారు. అలాగే శ్రీశైలం నాయకుడు ఏరాసు ప్రతాపరెడ్డి కూల్ చేసేందుకు అయనకు తెలుగు దేశం పార్టి రాష్ట్ర ఉపాద్యక్షులుగా చేస్తున్న ప్రకటిన జారీ చేశారు.

## ఘనంగా మేడే వేడుకలు




**వెల్దుర్తి, మే1, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని ఏఐటియుసి, సిఐటియు, సిపిఐ, సిపిఎం కార్యాలయాలతో పాటు హమాలీ, ఆటో, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్‌ల స్థూపాల వద్ద మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని కార్మికులంతా కలిసి బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల వద్ద ఎర్రజెండాలను కట్టి కార్మికసంఘాల కార్యాలయాలకు రంగులు వేసి అందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఐటియు కార్యాలయం వద్ద మండల కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ ఆటోవర్కర్స్ భవన నిర్మాణ కార్మికులు, చిన్న వ్యాపరస్తుల సంఘం నాయకులు మార్కెట్ హమాలీ, తదితర సంఘాలు కర్నూలు జిల్లా ఆటోవర్కర్స్ ఉపాధ్యక్షులు ఏసయ్య. కర్నూలు జిల్లా ఏపి అంగన్‌వాడీ అధ్యక్షురాలు చాందినీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. 135వ మేడే సందర్భంగా ఏపి ఆంగన్‌వాడీవర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. లలితమ్మ, వెల్దుర్తి సీనియర్ నాయకులు హరిప్రసాద్‌లు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు గిరిబాబు, కోకిల నాగరాజు, నాగమద్దయ్య, మాధవస్వామి, ఈదమ్మ, వరలక్ష్మీ, జ్యోతి, రేణుక, షమీనా, రామాంజనేయులు, చిన్నమాదులు, అనిల్, బాష, చాంద్‌బాష, నాగరాజు, రవి, సురేష్ పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాపాడుకుందాం



**చాగలమర్రి, మే1, ప్రభాతవార్త:** స్థానిక మెయిన్ బజారులోని చావిడి వద్ద సీఐటీయు మండల అధ్యక్షులు గుత్తి నరసింహులు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలశాఖ అధ్యక్షులు గుత్తి నరసింహులు సీఐటీయు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల చట్టాలను, హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తున్నాయని కార్మికుల హక్కులకు కాపాడుకుందామన్నారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేశారని కార్మిక సంక్షేమ బోర్డులను నిరుపయోగం చేశారన్నారు. శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని, ఆంధ్ర రాష్ట్రంలో ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు చెల్లించడంలేదని జీతాలు అడిగితే వారిని ఉద్యోగాల్లో నుంచి తొలగించడం, భయభ్రాంతులకు గురిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం పెద్దఎత్తున ఉద్యమించాలి



**బేతంచెర్ల, మే1, ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని సీపీఐ, సీపీఎం, ఏఐటీయుసీ, సీఐటీయుల ఆధ్వర్యంలో జరిగిన మేడే ఉత్సవాల్లో కార్మికులందరూ హక్కుల కోసం ఉద్యమించాలని సీపీఐ నాయకులు భార్గవ్, సీపీఎం నాయకులు యల్లయ్య, సుబ్బరాయుడులు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఆయా కార్మిక సంఘాల కార్యాలయాల వద్ద, పార్టీ కార్యాలయాల వద్ద ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో నిరాడంబరంగా మేడే ఉత్సవాలను జరుపుకున్నారు. సీఐటీయు కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి నాయకులు జెండాను ఎగురవేశారు. అలాగే సిమెంట్‌నగర్‌లో ఏఐటీయుసీ కార్యాలయం వద్ద ఏఐటీయుసీ నాయకులు, కార్మికులు జెండాను ఎగురవేయడం జరిగింది. అనంతరం ఆయా కార్యక్రమాల్లో నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న వామపక్షాలు పోరాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను పాలక ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నాయన్నారు. వాటి పై ఉద్యమించకపోతే రాబోయే కాలం కార్మికుల మెడలకు ఉరితాడుగా మారే చట్టాలను ప్రభుత్వాలు తీసుకురావడానికి సంసిద్ధమవుతున్నాయని వారన్నారు. వీటన్నింటి పై పోరాడేందుకు కార్మికులు అన్ని విధాలుగా సంసిద్దులు కావాలని వారు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. నాయకులు రామాంజనేయులు, ఉదయ్‌కుమార్, తిరుమలేష్, ఈశ్వరయ్య, అధిక సంఖ్యలో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## జ్వాలవీరభద్రస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, మే01, ప్రభాతవార్త :** లోకకల్యాణం కోసం దేవస్థానం బుదువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలవీరభద్రస్వామివారికి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయప్రాంగణంలోని మల్లికార్జుస్వామివారికి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్దజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలంప్రాజెక్టు, మే01, ప్రభాతవార్త**

శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)బుధవారంనాడు కామేశ్వర నాట్య కదంబ అకాడమీ ఆఫ్ కూచిపూడి, మంచిర్యాల వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయక కౌత్వం, మహాదేవశంభో, జత్విరం, మూషికవాహన తదితర గీతాలకు అపర్ణ, అన్నపూర్ణ, శ్రీతిక, తేజస్వి, సమన్విత తదితరలు నృత్య ప్రదర్శన చేసారు. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు

**– డీయస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి**



**గడివేముల, మే01, ప్రభాతవార్త;** నంద్యాల టౌనన్‌డీయస్పీ ఎన్. రవీంద్రనాథ్‌రెడ్డి, నంద్యాల సబ్ డివిజన్‌లోని పాణ్యం సర్కిల్ గడివేముల పోలీస్‌స్టేషన్ పరిధిలోని దుర్వేసి, కొరటమద్ది గ్రామాల్లో బుధవారం కేంద్ర సాయుధ బలగాలు స్థానిక పోలీసు అధికారులు, వారి సిబ్బందితో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీయస్పీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు ఎహక్కను వినియోగించుకునేందుకు పోలీసులు ఎల్లవేళలా అండగా ఉంటారన్నారు. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు, అపోహాలకు గురిగాకుండా స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ కేంద్ర ఎన్నికలసంఘంనిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, కుల, మత వర్గాల మధ్య విద్వేషాలకు విబేధాలకు దారి తీసేవిధంగా ప్రసంగాలు చేయరాదన్నారు. ఎవరైనా ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించిన పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రజలకు సంక్రమించిన ఓటుహక్కును ప్రశాంత వాతావరణంలో వారు వినియోగించుకునేలా ప్రజలకు భరోసా కల్పించడం కోసం కేంద్ర సాయుధ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాణ్యం సీఐ నల్లప్ప, గడివేములెస్ వెంకటసుబ్బయ్య, స్థానిక పోలీసులు, కేంద్ర సాయుధ బలగాల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## నాటుసారా తయారీదారులు పాత నేరస్థుల పై ప్రత్యేక నిఘా ఉంచండి



**– సెబ్ డిప్యూటీ కమిషనర్ టి. విజయ్‌శేఖర్**

**బనగానపల్లె, మే1, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నాటుసారా తయారీదారులు, పాత నేరస్థులు, అక్రమ మద్యం రవాణా పై ప్రత్యేక నిఘా ఉంచాలని అనంతపురం సెబ్ డిప్యూటీ కమిషనర్ టి. విజయ్‌శేఖర్ సూచించారు. బుధవారం బనగానపల్లె సెబ్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల కోడ్ అమలు నాటి నుండి నమోదైన కేసుల వివరాలు, పట్టుబడిన వాహనాలను, సీజ్ చేసిన మద్యం వివరాలను ఆయన తనిఖీ చేశారు. అలాగే స్టేషన్‌లోని పలు రికార్డులను ఆయన పరిశీలించడం జరిగింది. స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో నాటుసారా తయారీదారులు, పాత నేరస్థుల పై ప్రత్యేక నిఘా ఉంచడంతోపాటు అక్రమ మద్యం రవాణ విషయంలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని సెబ్ సిబ్బందిని ఆదేశించారు. ఆయనతోపాటు బనగానపల్లె సెబ్ సీఐ వై. జోగేంద్ర, ఎస్ఐ పోతులయ్య, సిబ్బంది ఉన్నారు.

## పేదలకు, పెత్తందారులకు జరుగుతున్న యుద్ధంలో..ప్రజలే న్యాయనిర్ణేతలు..!

**– వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసేని విరుపాక్షి**

**ఆలూరు, మే 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఈ నెల 13వ తేదీన జరుగనున్న ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు జరుగుతున్న యుద్ధంలో..ప్రజలే న్యాయనిర్ణేతలు..అని వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసేని విరుపాక్షి, కర్నూలు ఎంపి అభ్యర్థి వైఐ రామయ్యలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి, ఎంపి అభ్యర్థి బివై రామయ్య, ఎంపి గోరంట్ల మాధవ్, ఆలూరు అసెంబ్లీ అబ్జర్వర్ తెర్నేకల్ సురేందర్‌రెడ్డిలకు నాయకులు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో గ్రామాల రూపురేఖలు మార్చారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థను రూపొందించి వివిధ రకాల ప్రభుత్వ సేవలను ఇంటివద్దకే సిఎం జగన్ తీసుకొచ్చారన్నారు. సిఎం జగన్ ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చి రాష్ట్ర ప్రజలమదిలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. మే 13న జరిగే పోలింగ్‌లో ఓటరు మహాశయులందరు 2సార్లు ఫ్యాన్ గుర్తుకు బటన్ నొక్కి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి, ఎంపి అభ్యర్థి రామయ్యలను గెలిపించాలని కోరారు. జగనన్న మీ కోసం 200సార్లు బటన్ నొక్కారని మీరు రెండుసార్లు బటన్ నొక్కి ఆలూరు అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోట్ల హరిచక్రపాణిరెడ్డి, శశికళ కృష్ణమోహన్ దంపతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, మే01, ప్రభాతవార్త :**

లోక కల్యాణం కోసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కాగా సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, ఫలుఫలోదాకాలతోనూ, హరిద్రోదకం, శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## శ్రీశైలం క్షేత్రంలో ప్లాస్టిక్ నిషేధం




**శ్రీశైలంప్రాజెక్టు, మే01, ప్రబాతవార్త**

పర్యవరణ పరిరక్షణలో భాగంగా శ్రీశైలక్షేత్రపరిదిలో ప్లాస్టిక్ వినియేగాన్ని పూర్తిగా నిషేదించేందుకు అదికారులు చర్యలు చేపట్టారు. శ్రీశైలమహాక్షేత్రాన్ని ప్లాస్టిక్ రహిత క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు దేవస్థానం కార్యనిర్వహాణాదికారి డి. పెద్దిరాజు ఆదేశాల మేరకు పర్యవేక్షకులు అయ్యన్న పారిశుధ్య సిబ్బందితో దేవస్థానం చెక్కపోస్టు వద్ద ప్లాస్టిక్ బాటీళ్లను భక్తులు క్షేత్రంలోకి తీసుకురాకుండా తనిఖీలు చేసారు. అదే విధంగా స్థానిక వ్యాపారాలు, హోటళ్ల నిర్వహకులు మొదలైనవారంతా ప్లాస్టిక్ కవర్ల వినియేగానికి బదులు కాగితపు కవర్లు, గుడ్డ సంచులు, జూట్ బ్యాగులు మొదలైనవాటిని వినియేగించాలని తెలియజేసారు. ప్లాస్టిక్ బాటిళ్లకు బదులుగా మట్టి, స్టీలు, రాగి, సీసాలను వినియేగించాలని తెలిపారు. భక్తుల సౌకర్యర్థమై దేవస్థానం పలుచోట్ల ఉచిత మినరల్ ప్లాంట్లును ఏర్పాటు చేసిందని కావున వాటిని భక్తులు వినియేగించుకోవాలని కోరారు. కావున దేవస్థానానికి స్థానికులు, భక్తులు సహకరించవలసిందిగా కోరారు.

## టంగుటూరు పెద్దమ్మ ఆలయ అభివృద్ధికి రూ.80వేలు విరాళం



**బనగానపల్లె, మే1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో కొలువైన శ్రీ పెద్దమ్మ ఆలయ అభివృద్ధికి సింధూరి, రవీంద్రారెడ్డిలు రూ.80వేలు ఆలయ అభివృద్ధికి విరాళంగా ఇచ్చినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన జంపని లక్ష్మిదేవి, బ్రహ్మానందరెడ్డి కూతురు సింధూరి కుమారుడు రవీంద్రారెడ్డి అమ్మవారు తమ ఇంటి ఇలవేల్పు కావడంతో ఆలయ అభివృద్ధికై తమ వంతు విరాళం అందించినట్లు వారు తెలిపారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ ప్రజలు వారికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు.

## శ్రీరంగాపురంలో వైకాపా మద్దతుదారులు తెదేపాలో చేరిక

**– జగన్‌ను నమ్మితే మీ ఆస్తులన్నీ పోగొట్టుకుంటారు–కెఇ శ్యాంబాబు**

**వెల్దుర్తి, మే1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో వైకాపా మద్దతు దారులు బుధవారం పత్తికొండ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కెఇ శ్యాంబాబు సమక్షంలో తెదేపాలో చేరారు. పార్టీలో చేరిన వారికి కెఇ శ్యాంబాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలోని శ్రీరంగాపురం, గోవర్ధనగిరి, యల్. నగరం, రత్నాపల్లి, కొసనాపల్లి గ్రామాల్లో ఆయన ప్రజలతో మాట్లాడుతూ రాబోవు రోజుల్లో తెదేపా అధికారంలోకి వస్తుందని చంద్రబాబునాయుడు సిఎం అవుతారని మన మండలంలోని సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. చెరువులకు నీళ్లు నింపి త్రాగునీరు, సాగునీరు అందిస్తామన్నారు. గతంలో తాము వేసిన రోడ్లపై వైకాపా నాయకులు తిరుగుతూ తాము వేసినట్లు చెప్పుకుంటున్నారన్నారు. చంద్రబాబు ప్రకటించిన మెనిఫెస్టో అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూరేలా ఉందన్నారు. తెదేపాకు మీ మద్దతు కావాలని ఆయన కోరారు. మీ మండలంలో వైకాపా నాయకులు అన్యాయాలకు, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నాకు ఎమ్మెల్యే పదవిపై ఆశలేదని, ప్రజలకు సేవ చేసేందుకు వచ్చానని కెఇ శ్యాంబాబు అన్నారు. రాబోవు ఎన్నికల్లో జగన్‌ను నమ్మితే మీ ఆస్తులన్నీ పోగొట్టుకుంటారని ఆయన ప్రజలతో అన్నారు. ఈ కార్యక్రమంలో కెఇ నిఖిలేష్‌గౌడ్, జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, మండల తెదేపా అధ్యక్షులు టి. ఇ. బలరాంగౌడ్, యల్. నగరం విజయమోహన్‌రెడ్డి, పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి, యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, మాజీ ఎంపిపి యల్. ఇ. జ్ఞానేశ్వర్‌గౌడ్. సూదేపల్లి జయరాముడు, ఈదుల వెంకటరాముడు, అమర్‌నాథ్‌గౌడ్, మహీధర్‌రెడ్డి, మాధవరావు, మాధవస్వామి, మూలింటి రాజు, రామచంద్రుడు, గోపాల్, మోహన్‌రెడ్డి, పెద్దహనుమంతు, క్రిష్ణారెడ్డి, ఆనంద్, రామాంజనేయులు, సుధాకర్‌గౌడ్, బజారు, మెకానిక్ నారాయణగౌడ్, గిడ్డయ్య, ఐజయ్య, రాఘవేంద్రగౌడ్, సూరి, రాంబాబు, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



**పత్తికొండ, మే 1, ప్రభాతవార్త**

138వ మేడు కార్మిక దినోత్సవ వేడుకలు బుధవారం స్థానిక చదువుల రామయ్య భవనం నందు ఘనంగా నిర్వహించారు. మాజీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి, సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ పి భీమేము లింగప్ప పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డిప్యూటీ కార్యదర్శి ఎన్ కృష్ణయ్య, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఆర్ గురుదాస్, ఏఐటియుసి తాలుక అధ్యక్ష కార్యదర్శులు జి నెట్టికంటయ్య, ఎం రంగన్న, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెద్ద వీరన్న, ఎన్ రామాంజనేయులు, ఏఐటియుసి తాలుక గౌరవ అధ్యక్షులు బి మాదన్న, ఏఐటియుసి తాలుక డిప్యూటీ కార్యదర్శి జి గుండుభాష, ఏఐటియుసి తాలుక ఉపాధ్యక్షులు ఎం రాజప్ప, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎంకె సుంకన్న, హమాలీ, ఆటో సంఘం నాయకులు కొండయ్య, రఫీ, నెట్టికల్లు, ఉచ్చన్న, ఉసేని తదితరులున్నారు.

## ఎమ్మెల్యే ఆర్థర్ సమక్షంలో కాంగ్రెస్సులోకి భారీ వలసలు

**నందికొట్కూరు,మే 1,ప్రభాతవార్త:** నియోజవకవర్గంలోని వివిధ మండలాల నుండి ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ సమక్షంలో భారీగా కాంగ్రెస్సు పార్టీలో చేరారు. బుధవారం స్తానిక పార్టీ కార్యాయంలో తిమ్మాపురం, చెరుకుచెర్ల, మిడుతూరు మండలం మాసపేట, పాములపాడు మండలం నుండి చెలిమిల , ఇంగాపురం, జూపాడుబంగ్లా మండలం నుండి తాటిపాడు, మండల కేంద్రం నుండి షేక్ మాలిక్‌బాష, శాలిఫైల్మాన్, కరిముల్లా, మాజీ సర్పంచ్ నడిపి నాగన్న, హోనుమంతుతో పాటు పలువరు కాంగ్రెస్సు తీర్థం పుచ్చుకొనగా ఎమ్మెల్యే వారందరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు బడుగుబలహీన వర్గాలకు కాంగ్రెస్సు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, ఎన్నికల అనంతరం కేంద్ర రాష్ట్రాలలో కాంగ్రెస్సు ప్రభుత్వాలు ఏర్పాటు అవుతాయని, ప్రాంతీయ పార్టీలు ఆచరణలో అమలు కాని హామీలు ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని, పిసిసి అధ్యక్షురాలు వై.యస్.షర్మిల నాయకత్వంలో అందరం కలిసికట్టుగా పనిచేసి విజయం సాధిద్దామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్సు పార్టీ అధికార ప్రతినిధి షరీప్, పెద్ద వుశేనయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రాతకోటలో 138వ మేడే వేడుకలు



**పగిడ్యాల, మే 1,ప్రభాతవార్త :** పడ్యాల మండలం పడమర ప్రాతకోటలో బుధవారం 138వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు అయినా దారిద్రరేఖలో పేదలు జీవిస్తున్నారన్నారు. పేదలు పేదలుగా జీవిస్తున్నారనీ ధనవంతులు మరింత ధనవంతులు అవుతున్నారన్నారు. కార్మిక కర్షకులు పేదలు ఐకమత్యంతోసమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలనీ ప్రపంచ కార్మికుల దినోత్సవం రోజు అందరు ప్రతినభూనాలనీ అబ్దుల్ మజీద్ ఫిలుపు నిచ్చారు. ఎ కలాం, ఈసూప్, వెంకటేశ్వర్లు, బాబు, కురువ బాలు, ఈశ్వరయ్య, శాలు పాల్గొన్నారు.

## పెద్దకడుబూరు మండలం నుండి పోటీలో నిలిచిన ముగ్గురు ఎమ్మెల్యే అభ్యర్థులు..!

:- రాఘవేంద్రరెడ్డి,సామెల్,పరమేష్‌లకు గుర్తులు కేటాయింపు

:- తుదిజాబితా వెల్లడించిన ఎన్నికల అధికారులు

**పెద్దకడుబూరు,మే 1,ప్రభాతవార్త :** మంత్రాలయం నియోజకవర్గం నుండి అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను ఎన్నికల అధికారులు వెల్లడించారు. వారికి కేటాయించిన గుర్తులను కూడా జాబితాలో పొందుపరిచారు. మంత్రాలయం నుండి ప్రధాన పార్టీలైన వైసిపి,టిడిపి నుండి బాలనాగిరెడ్డి,మాధవరం రాఘవేంద్రరెడ్డిలు పోటీ పడుతుండగా వారితో పాటు కాంగ్రెస్,బిఎస్పీ,జాతీయ,జనసేన స్వతంత్ర్య అభ్యర్థులు కలుపుకుని మొత్తం 8మంది ఎన్నికల బరిలో నిలిచినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. పెద్దకడుబూరు మండలం నుండి ముగ్గురు అభ్యర్థులు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు. మండల పరిధిలోని జాలవాడి గ్రామానికి చెందిన గుడిపి సామెల్ బిఎస్పీ పార్టీ నుండి బరిలో నిలువగా ఆయనకు ఏనుగు గుర్తు కేటాయించారు. అలాగే కంబదహాల్ గ్రామానికి చెందిన ఆర్ రావేంద్రరెడ్డి జాతీయ జనసేన పార్టీ నుండి బరిలో నిలాచారు ఆయనకు పెన్‌స్టాండ్ గుర్తును కేటాయించారు. హనుమాపురం గ్రామానికి చెందిన చక్కెర పరమేష్ వాల్మీకి అనే యువకుడు స్వతంత్ర అభ్యర్థిగా ఉన్నారు అతనికి ఎన్నికల అధికారులు ల్యాప్‌ట్యాబ్ గుర్తును ఎన్నికల అధికారులు కేటాయించారు. ఒకే మండలం నుండి ముగ్గురు వ్యక్తులు ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీలో నిలవడంతో మండల ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు. వీరికి ఎన్ని ఓట్లు పడతాయి. ఏ పార్టీ ఓట్లు చీలుస్తారోనని ఆయా గ్రామాల్లో ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేయడమే గొప్ప అని వారి ధైర్యాన్ని మెచ్చుకోవచ్చుని మరికొందరు చర్చించుకుంటున్నారు. అయితే ఈ ముగ్గురు అభ్యర్థులు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ఇంకా ప్రారంభించలేదు. వీరికి ప్రజలు ఎంతవరకు మద్దతు తెలుపుతారో చూడాలి..ఈ ఎన్నికల్లో ఎన్ని ఓట్లు తెచ్చుకుంటారో వేచి చూడాల్సిందే..

## ఘనంగా మే డే వేడుకలు



**గడివేముల, మే01, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం 138వ మే డే వేడుకలను బుధవారంనాడు ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ జెండా ఎగురవేసి ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున మే డే వేడుకలు నిర్వహించారు. ఆటో కార్మికులు ఈ సందర్భంగా మిఠాయిలు పంచి మేడే వేడుకలను జరుపుకున్నారు. దాదాపుగా 40 మంది ఆటో కార్మికులు పాల్గొన్నారు. అలాగే హమాలీ వర్కర్స్ ఆధ్వర్యంలో గడివేములలో 138వ మే డే వేడుకలను సీఐటీయూ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 15 మంది హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధిలో కార్మికులు, కర్షకులే కీలకపాత్ర



**నంద్యాల విద్య, మే 1, ప్రభాతవార్త:** దేశ అభివృద్ధిలో కార్మికులు, కర్షకులు కీలకపాత్ర వహిస్తున్నారని వారి కష్టానికి తగిన ఫలితాలు దక్కేలా చూడడం అందరి బాధ్యత అని లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్, ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డా.రవికృష్ణ పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా లయన్స్‌క్లబ్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ చంద్రమోహన్, కార్యదర్శి నాగరాజు, సభ్యులు ఆంజనేయ గుప్తా, ఎంపివి రమణయ్య, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల దినోత్సవం రోజున శ్రామికులకు సన్మానం జరపడం అభినందనీయం అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవంలో కారల్‌మార్క్స్ చేసిన పోరాట స్ఫూర్తిని ఉత్తేజపరిచి మరింత ముందుకు నడిపించిందన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకం కండి పోరాడితే పోయేది ఏమిలేదు బానిస సంకేళ్ళు తప్ప అనే నినాదంతో ముందుకు సాగారని పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షులు బాబురావు సౌజన్యంతో కార్మికులైన మల్లిఖార్జున, కుమార్‌లకు సత్కారం చేశారు. కార్యక్రమంలో మేడం చంద్రశేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

:- కర్నూలు పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు మీర్ తారిఖ్ ఆలీ



**ఆలూరు,మే 1,ప్రభాతవార్త :** త్వరలో జరుగనున్న ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని కర్నూలు పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు మీర్ తారిఖ్ ఆలీ అన్నారు. బుధవారం పట్టణంలోని మోడల్ పాఠశాలలో ఎన్నికల పిఓ,ఓపిఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ అధికారి ఈ ఎన్నికల్లో భాద్యతగా తమ విధులు నిర్వర్తించాలన్నారు. ప్రలోభాలకు గురికాకుండ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల లైజన్ ఆఫీసర్ సామేల్ పాల్,ఆర్ఓ రామునాయక్,తహశీల్దార్ చంద్రశేఖర్,డిప్యూటీ తహశీల్దార్లు రజనీకాంత్‌రెడ్డి,గూండాల నాయక్,ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐ ఓబులేష్‌లు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం..!



**దేవనకొండ,మే 1,ప్రభాతవార్త :** కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఏఐటియుసి మండల గౌరవ అధ్యక్షులు ఎం నరసారావు అన్నారు. 138వ మేడేను దేవనకొండ క్రాస్ రోడ్డు టర్నింగ్ నందు ఏఐటియుసి కార్యాలయం ముందు ఏఐటియుసి మండల నాయకులు గంగన్న,బడేసాహెబ్‌ల అధ్యక్షతన జరిగింది. ముందుగా ఏఐటియుసి అరుణ పతాకాన్ని హమాలీ కార్మికుడు బోయ దస్తగిరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నరసారావు మాట్లాడుతూ 1886 మే 4న అమెరికాలోని చికాగో నగరంలో హేగ్ మార్కెట్ సెంటర్‌లో 8గంటల పనిదినాల కోసం కార్మికులు ర్యాలీ నిర్వహిస్తున్న వారిపై జరిగిన కాల్పుల్లో అనేకమంది కార్మికులు చనిపోవడం జరిగిందని వారి త్యాగాలకు గుర్తుగా రక్తంలో తడిచిన గుడ్డను జెండాగా చేసుకుని మేడేని అప్పటి నుంచి జరుపుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏఐటియుసి 1920 అక్టోబరు 31న ఆవిర్భవించిందని అప్పటి నుండి ఇప్పటివరకు కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం 8గంటల పనిదినాల కోసం,44కార్మిక చట్టాలు,సమాన పనికి సమాన వేతనం,బాల కార్మికుల చట్టం అనేక చట్టాలు సాధించడంలో అలుపెరుగని పోరాటం చేసిందని గుర్తు చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వాలు కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. అసంఘటిత రంగాల కార్మికులైన ఆటో హమాలీ స్కీం వర్కర్లు,భవన కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,హమాలీ,ఆటో సంఘం,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చిన్న పెద్దయ్య,రంగయ్య, మల్లికార్జున,మురళీ,రవి కుమార్,రామాంజి,కోదండ,నరేష్,మురళీ,నాగేంద్ర,వెంకటరాముడు, రామాంజనేయులు,ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.

## కురువ జిల్లా నాయకుడు ముకుందని కలిసిన టిడిపి ఎంపి అభ్యర్థి



**ఆదోని రూరల్,మే 1,ప్రభాతవార్త :** పట్టణంలో కురువ జిల్లా నాయకుడు ముకుందను బుధవారం టిడిపి ఎంపి అభ్యర్థి బెస్త నాగరాజు కలిశారు. ఈ మేరకు స్వయంగా ఎంపి అభ్యర్థి జిల్లా నాయకుడు ఇంటికి వెళ్లి ఓటును తమకు వేసి వేయించి గెలిపించాలని తెలియజేశారు. అనంతరం ముకుందా ఎంపి అభ్యర్థికి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి బెస్త నాగరాజు మాట్లాడుతూ కురువలంతా ఐక్యమత్యంతో ఉండాలని ఏదైన సమస్య వస్తే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అంతేకాకుండ కురువ కులస్తులకు సంబంధించిన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తమ ప్రభుత్వం వస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. అభ్యర్థితో పాటు పట్టణంలోని టిడిపి నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,మల్లికార్జున,బద్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మల్లెల లింగారెడ్డితో చర్చలు సఫలం....

-అలకవీడిన లింగారెడ్డి పార్టీ కోసం పనిచేస్తానని హామి..



**కర్నూలు న్యూసిటి, మే 1, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు పార్టీకి దూరంగా ఉంటున్న అసంతృప్త నేత కడప జిల్లా మాజీ అధ్యక్షులు ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డిని పొద్దుటూరులోని వారి నివాసంలో కలిసి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషిచేయాలని కోరిన జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి అధికారంలోకి వచ్చిన వెంటనే మల్లెల లింగారెడ్డికి న్యాయం జరిగేలా చూస్తామని అధినేత హామి ఇచ్చినట్లు ప్రభాకర్‌చౌదరి తెలిపారు. ఈసందర్భంగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజులరెడ్డితోపాటు ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి, ఇతర టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థుల విజయాల కోసం పనిచేస్తానని సమావేశంలో లింగారెడ్డి స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దేవగుడి నారాయణరెడ్డి, జమ్మలమడుగు రమణారెడ్డితోపాటు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి గెలిపింకుందాం..

**దేవనకొండ,మే 1,ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకోవాలని వైసిపి నాయకులు కోట్ల హరిచక్రపాణిరెడ్డి,ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి సోదరుడు వెంకటేష్,జడ్పిటిసి కిట్టు,వైసిపి మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు, నాయకులు మోహన్‌రెడ్డి,ప్రభాకర్‌రెడ్డి,లుముంబా ,దివాకర్ నాయుడు,ప్రేమ్‌నాథ్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపేట,దేవనకొండ, అలారుదిన్నె,పొట్లపాడు,కుంకనూరు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపి ప్రభుత్వానికి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు షేకమ్మ, మల్లయ్య,సోమశేఖర్‌రెడ్డి,వైసిపి నాయకులు మదన్‌మోహన్‌రెడ్డి,కందనాతి రంగన్న,కటికె కృష్ణ,కొత్తపేట బాబు, రామచంద్ర,ఆనంద్,కేసన్న,శంకరయ్య,టోపి యూసుఫ్ పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు

**కోవెలకుంట్ల, మే 1,ప్రభాతవార్త :** పట్టణ ంలో కార్మిక దినోత్సవ వేడకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక జమ్మలమడగు క్రాస్ రోడ్డు వద్ద అఖిలబారత కార్మిక సంఘాల సమాఖ్య అనుబంద యూనియన్ భగత్‌సింగ్ హమీలీ సంఘం అద్వర్యంలో మే డే ఉత్సవాలు నిర్వహించారు. సంఘం అద్యక్షులు చక్రవర్థ,కార్యదర్శి కంబగిరి రాముడు, అద్యర్యంలో ఎఐయస్‌టియు రాష్ట్రం అద్యక్షులు కరీంభాష, జెండాను ఎగుర వేశారు.ఈ కార్యక్రమంలో అప్పపోగు వెంకటసుబ్బయ్య, రెడ్డిపల్లె ఓబులేసు, విశ్రాంత కార్మిక నాయకుడు మహేశ్వరావు, దాసరి సంఘం నాయకులు మొగుసాల.నరసింహా, పూసల సంఘం నాయకులు రాముడు, తాలూకయువ సమాఖ్య నాయకులు సుబ్బారెడ్డి, కంపమల్ల ఓబులేసు, ముస్లీంమైనార్టి నాయకులు ఖాశీం, హమాలీ కార్మికులు అన్నయ్య, ఎల్లయ్య, సత్యం, ఏసుబాలు,రవి,శ్రీను తదితరులు పాల్గొన్నారు

## మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కులకై ఉద్యమించాలి



**ఆత్మకూరు మే1 ,ప్రభాతవార్త:** పెట్టుబడిదారి విదానానికి, శ్రమదోపిడికి వ్యతిరేకంగా కార్మికులు పోరటాలు నిర్వహించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, సిఐటియు పట్టణ అధ్యక్షులు రజాక్, కార్యదర్శి రామ్‌నాయక్‌లు అన్నారు. బుదవారం పట్టణంలో 138వ మేడే సందర్బంగా సిఐటియు జెండాను ఆటో స్టాండ్లు, హమాలి యూనియన్‌ల దగ్గర ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అమెరికా దేశంలో చికాగో నగరంలో పెట్టుబడిదారి విదానానికి, వెట్టి చాకిరికి, యాజమాన్యాల బానిసత్వానికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పనికోసం పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆ పోరాటాల ఫలితంగా నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు 8గంటల పని దినాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. 44 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కొర్డు తీసుకొచ్చి కార్మికులను బానిసత్వంలోకి తీసుకొస్తున్న పరిస్థితి ఉన్నదన్నారు. 8గంటల పని దినాన్ని రద్దుచేసి 12గంటల పని విదానాన్ని అమలు చేయాలని చూస్తున్నారని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్య పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రణదీర్, సురేంద్ర, జబివుల్లా, సద్దాం, మల్లయ్య, పుల్లయ్య, చాంద్, పరమేష్, సత్యనారాయణ, వలి, వెంకటేశ్వర్లు, సుబ్బయ్య, రాంబాబు, కార్మికులు, తదితరులు పాల్గోన్నారు.

## చిగలిలో రక్తదాన శిబిరం



**ఆస్పరి,మే 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిగలి గ్రామంలో వెలసిన కట్టెల తిప్పన తాత జాతర సందర్భంగా బుధవారం గ్రామపెద్దలు, యువత ఆద్వర్యంలో గోపి చారిటబుల్ బ్లడ్ సెంటర్ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదానం చేయడం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉంటారన్నారు. రక్తదానం చేస్తే గర్భిణిస్త్రీలకు చాలా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిగలి గ్రామ పెద్దలు విజయవంతంగా స్వచ్చంధంగా రక్తదానం చేశారు.

## ఘనంగా 138వ మేడే వేడుకలు



**ఆస్పరి,మే 1,ప్రభాతవార్త :** 138వ మేడేను స్థానిక సిపిఐ కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏఐటియుసి మండల నాయకులు హనుమంతు,చంద్రశేఖర్‌ల అధ్యక్షతన జరిగింది. ముందుగా ఏఐటియుసి మండల కార్యదర్శి కృష్ణమూర్తి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఐటియుసి మండల కార్యదర్శి కృష్ణమూర్తి,సిపిఐ సీనియర్ నాయకులు ఉరుకుందప్ప,బ్రహ్మయ్యలు హాజరై మాట్లాడుతూ 1886 మే 4న అమెరికాలోని చికాగో నగరంలో హే మార్కెట్ సెంటర్‌లో 8గంటల పనిదినాల కోసం కార్మికులు ర్యాలీ నిర్వహిస్తున్న వారిపై జరిగిన కాల్పుల్లో అనేకమంది కార్మికులు చనిపోవడం జరిగిందని వారి త్యాగాలకు గుర్తుగా రక్తంలో తడిచిన గుడ్డను జెండాగా చేసుకుని మేడేని అప్పటి నుంచి జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఏఐటియుసి 1920 అక్టోబరు 31న ఆవిర్భవించిందని అప్పటి నుండి ఇప్పటివరకు కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక సంఘం ఏఐటియుసి అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం 8గంటల పనిదినాల కోసం,44కార్మిక చట్టాలు,సమాన పనికి సమాన వేతనం,బాల కార్మికుల చట్టం అనేక చట్టాలు సాధించడంలో అలుపెరుగని పోరాటం చేసిందని గుర్తు చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వాలు కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. అసంఘటిత రంగాల కార్మికులైన ఆటో హమాలీ స్కీం వర్కర్లు,భవన కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాజశేఖర్,హమాలీ సంఘం నాయకులు గోవిందు,రంగస్వామి,గోపాల్‌కృష్ణ, మల్లి,బన్ని,రామకృష్ణ,పవన్ ,ఈరన్న,రామాంజనేయ,వీరేష్,శివ,రామయ్య,రవి, వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి వనరులపైనే తెదేపా దృష్టి : మాండ్ర



**నందికొట్కూరుటౌన్, మే 1, ప్రభాతవార్త :** రైతాంగం బాగుపడాలంటే ముందుగా సాగునీరు చాలా అవసరమని, నందికొట్కూరు నియోజకవర్గంలో ఉన్న సాగు వనరులను సద్వినియోగం చేస్తూ పంట పొలాలకు సాగునీరు అందించడంపైనే తెలుగుదేశం పార్టీ ప్రధానంగా దృష్టి సారించిందని నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలోని మాండ్ర స్వగృహంలో బుధవారం నియోజకవర్గంలోని పలు గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు పర్యటన సూపర్ సక్సెస్ కావడంతో నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు చాలా ఉత్సాహంగా ఉన్నారన్నారు. ప్రజాదళం కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబునాయుడే నందికొట్కూరులో ఇంతటి జనాన్ని ముందెన్నడూ చూడలేదనడం అభినందనీయమన్నారు. రెట్టించిన ఉత్సాహంతో తెదేపా నాయకులు, కార్యకర్తలు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. తెదేపా విజయంపై రోజు రోజుకు ధీమా పెరుగుతుండడంతో తెదేపాలోకి వలసలు భారీగా పెరుగుతున్నాయన్నారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల విషయంలో చాలా స్పష్టంగా ఉంటారన్నారు. గతంలో చంద్రబాబు హయాంలోనే ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్‌ను జీరో నుంచి నూరు శాతం పూర్తి చేసి జాతికి అంకితం చేశారన్నారు. కెసి రైతాంగం కోసం లిఫ్టులు ఏర్పాటు చేసి వారిని ఆదుకున్నది కూడా తెదేపానేనన్నారు. అదేవిధంగా మిడుతూరు ఎత్తిపోతల పథకం నిర్మాణంపై కూడా ఇటీవల జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో కనుచూపు మేరలో నీరు ఉన్నా వాడుకునే హక్కు లేకపోయిందని, తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే ఇక్కడి రైతాంగానికి ఆ నీరు వాడుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా తెదేపా అధికారంలోకి రాగానే తంగెడంచ సీడ్ ఫారంను అభివృద్ధిలోకి తెస్తామన్నారు. నూతన వంగడాలను ప్రపంచానికి అందజేయాలనే సంకల్పంతో స్థాపించిన జైన్ ఇరిగేషన్‌కు పూర్తి స్థాయిలో సహకారం అందజేస్తామన్నారు. పట్టణంలోని 21వ వార్డులో పలువురు వైసీపీ నాయకులు, కొత్తపల్లె మండలం గువ్వలకుంట్ల గ్రామ వైసీపీ నాయకులు మాండ్ర సమక్షంలో తెదేపా పార్టీలో చేరారు. అనంతరం పలు గ్రామాల్లో తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య, మాండ్ర లింగారెడ్డిలతో పాటు మాండ్ర శివానందరెడ్డి ఎన్నికల ప్రచారాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## కోడుమూరులో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

**కోడుమూరు,మే 1,ప్రభాతవార్త :** ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు బుధవారం కోడుమూరులో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా సిపిఐ పార్టీ కార్యాలయంను ఎరుపు తోరణాలతో అలంకరణలు చేశారు. స్థానిక సిపిఐ,సిపిఎం పార్టీల అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో మేడే సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సిపిఐ పార్టీ కార్యాలయం దగ్గర సినియర్ కార్మిక సంఘం నాయకులు దూళ్లభాస్కర్,సిపిఎం పార్టీ కార్యాలయం ఎదుట గఫూర్‌మియాలు ఎర్ర జెండాను ఎగుర వేశారు. అనంతరం కార్మిక సంఘం ప్రతినిధులు,కార్మికులు కార్మికులంతా ఐక్యంగా సమస్యలపై పోరాటాలు చేయాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అలాగే పలు చోట్ల కూడా కార్మిక సంఘాల ప్రతినిధులు ఎర్ర జెండాలను ఎగుర వేశారు. అదే విధంగా స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ భాగ్యరత్న ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. ముందుగా గ్రామ పంచాయితీ అధికారులు, కోడుమూరు టీడీపీ మండల కన్వీనర్ కోట్ల కవితమ్మ, సిబ్బంది సమక్షంలో మేడే వేడుకల కేకును కట్ చేశారు. అనంతరం పాలక వర్గం సభ్యులంతా కార్మిక దినోత్సవ వేడుకల ఆవశ్యకత గురించి ప్రసంగించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రంగాల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారులు సురేష్,పంచాయితీ వార్డు సభ్యులు ప్రతాప్‌రెడ్డి,షఫి,సిపిఎం



నాయకులు గఫూర్‌మియ్యా,వీరన్న,రాజు,ఎఐఎస్ఎఫ్ నాయకులు శ్రీరాములు,ఆటోయూనియన్ నాయకులు మధు,రాముడు,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో టిబి మందుల కొరత

## -ప్రైవేట్‌గా కొనండి అంటూ హుకుం జారీ....






**నంద్యాల విద్య, మే 1, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన ప్రభుత్వాసుపత్రిలో టిబి మందుల కొరత ఏర్పడడం రోగులు అవస్థల పాలవుతున్నారు. జిల్లాలో సుమారు 3400 మంది క్షయరోగులు ఉన్నారు. వీరికి ప్రతినెల ప్రభుత్వం నుంచి 3 వేల నగదుతో పాటు మందులు కూడ ఇవ్వాల్సి ఉంటుంది. 3 వేలతో వారు పౌష్టికాహారం తీసుకోవడానికి ప్రభుత్వం నిధులను సమకూరుస్తుంది. అయితే ఈనెల క్షయ రోగులకు మందులు ఇవ్వకపోవడంతో బయట కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ మందులు సుమారుగా రూ.500 నుండి రూ.1000ల వరకు అవుతాయి. ఆసుపత్రికి వెళ్లిన రోగులకు అక్కడున్న సిబ్బంది స్థానికంగా మందుల కొరత ఉందని ఈనెల మీరు బయట కొనుక్కోవాలని హుకుం జారీచేయడంతో క్షయవ్యాధి గ్రస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయంపై డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ శారదాబాయికి ఫోన్ చేసినప్పటికి స్పందంచకపోవడం విశేషం. నంద్యాల అర్బన్ టిబి యూనిట్‌కు సంబంధించిన డాక్టర్ వినయ్‌ని ప్రభాతవార్త వివరణ కోరగా గత ఏడాది అర్బన్ ప్రాంతంలో 421 మంది క్షయ రోగులున్నారని ఈఏడాది ఏప్రిల్ నెల వరకు 141 మంది రోగులున్నారన్నారు. క్షయవ్యాధి మందులు పై నుండి తక్కువ రావడంతో నాలుగురోజుల కోకసారి మందులు ఇస్తున్నామని గత ఏడాది 15 రోజులకోకసారి మందులు ఇచ్చేవారమని ఎన్నికల సమయం కాబట్టి బడ్జెట్ కారణంగా మందులు తక్కువగా వస్తున్నాయని ఈవిషయం త్వరలో పరిష్కారం అవుతుందన్నారు. టిబి యూనిట్‌కు ఇంచార్జీగా వ్యవహారిస్తున్న అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌ఓ శారదాబాయి ఫోన్లకు స్పందించకపోవడం విశేషం.

# రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం ఉమ్మడి మేనిఫెస్టో లక్ష్యం



**కర్నూలు న్యూసిటి, మే 1, ప్రభాతవార్త:** 2024 ఎన్నికల సందర్భంగా ఎన్డియే పక్షాలు టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టోను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, బిజెపి రాష్ట్ర ఎన్నికల ఇంచార్జీ సిదార్థనాథ్ సింగ్, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సంయుక్తంగా విడుదల చేసిన ఉమ్మడి మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రూపొందించడం జరిగిందని ఇది ప్రజలకు ఎంతో మేలు చేకూర్చేవిధంగా ఉందని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి తెలియజేశారు. బుధవారం టిడిపి కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పార్లమెంటు ప్రధానకార్యదర్శి అకేపోగు ప్రభాకర్, ఎంపీ డా.సంజీవ్‌కుమార్, కోడుమూరు అభ్యర్థి బొగ్గుల దస్తగిరి, బిజెపి కర్నూలు కన్వీనర్ సూర్యప్రకాష్, జనసేన నాయకులు ఆర్షద్‌లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 2023 మే 29న రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడు సభావేదిక నుండి నారాచంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రకటన చేశారని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లగా ప్రజల నుండి మంచి స్పందన కనిపించిందని వాటితో పాటు ప్రస్తుతం టిడిపి, బిజెపి, జనసేన పార్టీలతో కలిసి ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేశారని ఇందులో ప్రధానమైన అంశాలకు ప్రజల్లో స్పందన వచ్చిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో ప్రజలు విశ్వసించడం లేదని ప్రకటించారు. టిడిపి, జనసేన, బిజెపి ప్రకటించిన ఉమ్మడిమేనిఫెస్టోలో రైతులకు, మహిళలకు, యువతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. డ్వాక్ర మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు, సంవత్సరానికి ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడం, కుటుంబంలో చదువుకునే విద్యార్థులకు ఎంతమంది ఉంటే ఒక్కొక్కరికి రూ.15 వేలు, ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలలోపు స్త్రీలకు నెలకు రూ.1500లు ఆర్థికసాయం, రైతులకు ప్రతిసంవత్సరానికి రూ.20 వేల సహాయం, విద్యుత్ బిల్లులు పెంచబోమన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేయడం, యువత కోసం 5 సంవత్సరాల్లో 20 వేల ఉద్యోగాలు కల్పించడం, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇవ్వడం, చదువుకునే విద్యార్థులకు కెజి నుండి పిజి వరకు ఫీజు రీయింబర్స్‌మెంటు ఇవ్వడం వంటి వాటిని అమలు చేయడం జరుగుతుందన్నారు.

# సలహాలదారులే జగన్‌ను ఇంటికి పంపేందుకు సిద్ధమయ్యారా -బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి



**నందికొట్కూరు, మే 1, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సలహాదారులే జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపేందుకు సిద్ధమయ్యారా అనే అనుమానాలు జగన్ ఎన్నికల పసలేని మ్యానిఫెస్టో చూస్తే అర్థమవుతున్నదని మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని తన స్వగృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో బైరెడ్డి మాట్లాడుతు వైకాపా అయిదేళ్ళ పాలనలో ప్రజలకు, రైతులకు చేసింది ఏమిలేదని యం.పి.పోచా బ్రహ్మానందరెడ్డి సొంత ఊరిలోనే నీరు లేక ప్రజలు అల్లాడి పోతున్నారని, అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులకు నోచుకోలదని, కె.సి.కెనాల్, తెలుగుంగ, ఎస్.ఆర్.బి.సి.నీటిని విడుదల చేయకుండా పంటలు వేసుకోవద్దని రైతులకు చెప్పడం దారుణమని, గోరుకల్లు రిజర్వాయర్ పరిస్థితిపై యం.పి. సమాధానం చెప్పాలని, ప్రాజెక్టులపై ఆయనకు ఎలాంటి అవగాహనలేదన్నారు. నంద్యాల టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరి సిద్దేశ్వరం వద్ద ఊయల వంతెన వద్దని బ్రిడ్జి కక్ బ్యారేజి కట్టడం వలన ఇక్కడి రైతాంగానికి కష్టాలు తీరుతాయని చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళిందని దానికి ఆయన స్పందించి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చేపడుతామని హామీ ఇచ్చారన్నారు. జగన్ పాలన అంత ఇసుక, మద్యం, మైనింగ్, రియల్‌ఎస్టేట్, దందాలతో వ్యాపార కేంద్రాలుగా సాగిందని, వ్యవస్థలు అన్నింటిని నాశనం చేశారని, ఇప్పుడు వచ్చి మోసపు మాటలతో ఓట్లు అడిగేందుకు వస్తున్నారని వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం అయ్యారని ఆయన తెలిపారు. నందికొట్కూరులో ముస్లీం కోసం తన హాయాంలో ముబారక్ షాది ఖానా కట్టించి అందులో పేదలు నామమాత్రపు డబ్బు చెల్లించి శుభకార్యాలు చేసుకునేవారని, దానిని గత పదేళ్ళుగా ఓ వ్యక్తి ఆక్రమించుకొని అధిక రేట్లను వసూలు చేస్తు పీడిస్తున్నాడని, అంతేకాక ఇతను మతకలహాలు సృష్టించే రీతిలో సి.ఐ.ఎ.పై తప్పుడు ప్రచారం చేస్తు ముస్లీలంను మోసం చేస్తున్నాడని, తాన మాత్రం పట్టణంలోని హాజీనగర్‌లో రూ.50లక్షలతో ఇల్లు నిర్మించుకున్నాడని, సి.ఐ.ఎ.చట్టాన్ని అమోదించింధి జగన్ ప్రభుత్వమేనని, ఓట్ల కోసం ఇలాంటి మతాల మధ్య చిచ్చుపెట్టే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మరో వ్యక్తి గోనే సంచుల అమ్మకాల అక్రమాలకు పాల్పడ్డాని ప్రభుత్వం మారిన వెంటనే వీరిపై విచారణ చేయిస్తామని ఆయన తెలిపారు.

# ఈనెల 31 వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

**నంద్యాల విద్య, మే 1, ప్రభాతవార్త:** ఏపీ రాష్ట్ర క్రీడా ప్రాదికార సంస్థ అధ్వర్యంలో నంద్యాల జిల్లాలోని పట్టణ గ్రామీణ ప్రాంతాల్లోని వివిధ కేంద్రాల్లో వేసవి శిక్షణా శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రాజు తెలిపారు. ఈసంవత్సరం ఎన్నికలు ఉన్న సందర్భంగా వేసవి శిక్షణా శిబిరాలను మే 15 నుంచి జూన్ 14 వరకు నిర్వహించాలని రాష్ట్ర క్రీడాప్రాదికార సంస్థ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రత్యేక ఉత్తర్వులు జారీచేశారు. వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించే ఇంచార్జీలందరు ఈమర్పును గమనించాలని ఆయన కోరారు. క్రీడల వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి రగిలించడం మూలంగా వారిలో ఒక నూన్యతభావాన్ని తొలగించి సమాజంలో ముందడుగు వేసేందుకు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.

# శ్రీ రంగనాదజుని తాత్కాలిక హుండీ లెక్కింపు



**జూపాడుబంగ్లా, మే 1 , ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలం తర్తూరు శ్రీరంగనాండజస్వామి బ్రహ్మోత్సవాలు ముగిసిన అనంతరం బుధవారం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్, ఛీఫ్ పెస్టివల్ ఆఫీసర్ శశికుమార్ అధ్వర్యంలో తాత్కాలిక హుండీ లెక్కించారు. హుండీ లెక్కింపులో రూ.4,42,901 అదాయం వచ్చింది. అదే విధంగా టిక్కెట్ల ద్వార రూ.3,45,000లు వచ్చిందని ఈఓ ఎడి వెంకటరమణ తెలిపారు. గత యేడాది కంటే ఈ యేడాది టిక్కెట్ల ద్వారా వచ్చిన అదాయం రూ.35,000 లు తగ్గింది. ఈ సందర్భంగా ఏఎస్ఐ జయంతి అధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ సిబ్బంది, గ్రామానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు



**నందికొట్కూరు, మే 1, ప్రభాతవార్త:** పట్టణంలోని సి.పి.యం. సి.పి.ఐ. సి.పి.ఐ.(యం.యల్) న్యూడెమొక్రసీ పార్టీ, సి.ఐ.టి.యు, ఏ.ఐ.టి.యు.సీ.లు 138వ మేడే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాయి. బుధవారం వేరువేరుగా తమ పార్టీ కార్యాలయాల వద్ద పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుత కేంద్రంలోని మతోన్మాద ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్మికులు, కర్షకులు, ప్రజలు సిద్ధం కావాలని నాయకులు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు ఎం.నాగేశ్వరరావు, బాస్కర్‌రెడ్డి, పక్కీర్‌సాహెబ్, గోపాలక్రిష్ణ, సి.పి.ఐ.నాయకులు వి.రఘురాంమూర్తి, ఎం.శ్రీనువాసులు, రజితమ్మ, దినేష్, ప్రమోద్, న్యూడెమొక్రసీ పార్టీ నాయకులు వై.నరసింహ్ములు, అరుణ్‌కుమార్, ఎం.గోపాల్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో అక్రమ మద్యం డబ్బును అరికట్టడమే లక్ష్యం - డిఎస్పీ



**ఆత్మకూరు మే1,ప్రభాతవార్త:** ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఓటర్లను అక్రమ మద్యం, డబ్బుతో ప్రభావితం చేయాలని చూస్తే ఎంతటి నాయకుడిపైనైన కేసు నమోదు చేయక తప్పదని ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ అధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుదవారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల అధికారులు, నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులో తరలి వెళ్తున్న అక్రమ మద్యంను నిషేదించేందుకు పోలీసుశాఖ ప్రత్యేక దృష్టి సారించనుందని వివరించారు. ఓటర్లను డబ్బుతో ప్రభావితం చేస్తే ఎన్నికల నిబంధనల క్రింద కేసులు తప్పదని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎన్నికలను ప్రశాంతమైన వాతవరణంలో నిర్వహించుకునే విదంగా ప్రజలు పోలీసుశాఖకు సహకరించాలని వివరించారు. అక్రమ మద్యంను నిషేదించేందుకు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులో ప్రత్యేక చెక్‌పోస్టును ఏర్పాటు చేసేందుకు కసరత్తులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. మరో 12 రోజులో జరగబోయో ఎన్నికల్లో పోలింగ్ స్టేషన్‌ల వద్ద అందరు తమ ఓటు హాక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని వివరించారు. క్రిష్ణ పరివాహక గ్రామీణ ప్రాంతాలలో మద్యం నిషేదం చేసే విదంగా పోలీసు వ్యవస్థ ప్రత్యేక నిఘా ఉంచిందని సూచించారు. ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకెళ్లితే ప్రజలకు అన్ని విదాలుగా పోలీసు సేవలు అందించేందుకు ముందుంటామని వివరించారు. శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల పరిధిలోని పోలీసుస్టేషన్‌లలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తూ ఎన్నికల నిబందనల మేరకు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు అనుమతులు ఇస్తున్నామని వివరించారు. ఎన్నికల సమయంలో అనవసరంగా ఘర్షణ వాతవరం నెలకొనే విదంగా చేస్తే కఠినమైన చట్టాలు అమలు చేసి జైలుకు పంపించడం తప్పదని హెచ్చరించారు.

రెండు నియోజకవర్గాలలో ఫ్యాక్షన్ గ్రామాలపై మెరుగైన పోలీసు సేవలు... శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలలో ఫ్యాక్షన్ గ్రామాలపై మెరుగైన పోలీసు సేవలు అందించే విదంగా సిబ్బంది సిద్ధంగా ఉన్నారని అన్నారు. ముఖ్యంగా పోలీసు స్టేషన్‌ల ప్రాంతాలను ఘర్షణ వాతవరణం నెలకొంటే అలాంటి వారిపై కఠినమైన చట్టాలు అమలుచేస్తామని తెలిపారు. ప్రస్తుతం రెండు నియోజకవర్గాలలో ఇప్పటి వరకు ప్రశాంతమైన వాతవరణంలోనే ఎన్నికలు కొనసాగుతునా న్నయని గుర్తుచేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు అక్రమ మద్యం, డబ్బు ఇతర ఆసాంఘిక శక్తులను అరికట్టే విదంగా పోలీసుశాఖ ప్రత్యేక చొరవ తీసుకుంటుందని వివరించారు.

# జోలదోరాశి ప్రాజెక్టు శంకుస్థాపన చేసి 16 నెలలు గడిచిన ఇటుక సాగలేదు

**కోవెలకుంట్ల, మే 1, ప్రభాతవార్త :** జోలదోరాశి వద్ద కుందు నదిపై రిజర్వాయరు నిర్మాణమునకు శంకుస్థాపన చేసి 16 నెలలు గడిచిన కనీసము ఇటుక కూడకదలలేదని బిసి ఇందిరమ్మ అన్నారు. ప్రజా కళ కార్యక్రమంలో బాగంగా బుదవారము మండల పరిదిలోని జోలదోరాశి కలుగొట్ల, రేవనూరు గ్రామాల్లో ప్రజాగళ కార్యక్రమము చేపట్టారు. ఈసందర్భముగా జరిగిన సభలో బిసి ఇందిరమ్మ మాట్లాడుతూ కందూనదిపై 16 నెలల క్రితము శంకుస్థాన చేసి కడతామని ఎన్నో ప్రగలాంబలు పలికారు.ఇప్పటికి మూడ సంవత్సరాలు గడిచిన కూడా కనీసము ఒక ఒక ఇటుక కూడా ముందుకు సాగలేదన్నారు. ఈఅమర్త సైకో సియయం పాలనలో దేశానికే అన్నము పెట్టే అన్నపూర్ణలాంటి అంధ్రప్రదేశ్ లో అకలి.,కేకలు వినపడుతున్నాయని అని అరోపించారు. కుందూనదిపై రిజర్వాయరు కడతామని అని ఓట్లు దండుకున్న ఐదు సంవత్సరాలు అయిన కూడా పనులు మొదలు కాలేదన్నారు. ఇక్కడి రైతులను ప్రజలను వైసిపి నాయకులు మోసము చేశారని అమె మండిపడ్డారు. కుందూ నది పెండింగు పనులు ఒక్కడ పనులు అక్కడే అగిపోయాయి గతంలో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు కుందూ నదిని యస్‌అర్‌బిసి నీళ్లఓ పారించిన ఘనత ఒక్క చంద్రబాబుకు దక్కిందన్నారు. రైతు క్షేమం గురించి ముఖ్యమంత్రి జగన్ తన మాటల్లో ఊదరగొట్టడము తప్పితే నిజంగా అన్నదాతలకు ఒరగబెట్టిందేమి లేదని అగ్రహము వ్యక్తం చేశారు. ఈ సందర్భముగా సూపరు సిక్కు పథకాలను గురించి ప్రజలకు వివరించారు.

# రానున్న రోజుల్లో తెదేపా ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది

-మాజీ డిప్యూటీ సిఎం కెఇ క్రిష్ణమూర్తి

--చంద్రబాబునాయుడు ప్రకటించిన పథకాలే తెదేపాను గెలిపిస్తాయి...



**వెల్దుర్తి, మే1, ప్రభాతవార్త :** రానున్న రోజుల్లో తెదేపా ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందని మాజీ డిప్యూటీ సిఎం కెఇ క్రిష్ణమూర్తి అన్నారు.వెల్దుర్తి తెదేపా కార్యాలయంలో ఆయన తెదేపా నాయకులతో కలిసి బుధవారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన పథకాలే తెదేపాను గెలిపిస్తాయన్నారు.తమ పార్టీ మెనిఫెస్టోలో మహిళలకు,యువత,రైతులకు పలు సంక్షేమపథకాలు ఉన్నాయన్నారు.బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం ఉంటుందన్నారు.జగన్ వైకాపా ప్రభుత్వంతో ప్రజలంతా విసుగు చెందారన్నారు.ప్రజల కష్టాలన్నీ తీరాలంటే వైకాపా ప్రభుత్వంను తరిమి కొట్టాలన్నారు.రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజలకు సంక్షేమపథకాలు అందించేలా చంద్రబాబునాయుడు రూపకల్పన చేశారన్నారు.తన కుమారుడు కెఇ శ్యాంబాబును,కర్నూలు ఎంపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజును ఆశీర్వదించాలని కెఇ క్రిష్ణమూర్తి ప్రజలకు కోరారు.రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వచ్చాక దాడులు,హత్యలు ఎక్కువ అయ్యాయన్నారు.మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.ఈ సారి వైకాపా మాయమాటలను నమ్మవదన్నారు.తెదేపాను బలపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు బొమ్మి రెడ్డిపల్లి సుబ్బరాయుడు,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాం గౌడ్,యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్.సూదేపల్లి జయరాముడు,ఈదుల వెంకటరాముడు,అమర్‌నాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి శ్రీశ్రీ..



**కోసిగి, మే 1, ప్రభాతవార్త :** 20వ శతాబ్దంలో తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు(శ్రీశ్రీ) అని శ్రీ చౌడేశ్వరీదేవి పాఠశాల హెచ్ఎం. కృష్ణమూర్తి, ప్రముఖ పాత్రికేయులు విజయ్‌కుమార్‌లు అన్నారు.. బుధవారం స్థానిక చౌడేశ్వరీ పాఠశాలలో ఏబివిపి ఆధ్వర్యంలో శ్రీశ్రీ 115వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ముందుగా మహాకవి విప్లవ రచయిత, హేతువాది అయిన శ్రీశ్రీ చిత్రపటానికి ఏబివిపి ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లలర్పించారు.. అనంతరం ఏబివిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, విజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ 1910వ సంవత్సరం ఏప్రిల్ 30వ తేదిన విశాఖపట్నంలో జన్మించిన ప్రముఖ కవి విప్లవ కవిగా సాంప్రదాయం ఛందోబద్ధంగా 'తెలుగు వీర లేవరా.. దీక్ష బూని సాగరా' అంటూ తన అక్షరాల తోనే ఆయుధాలుగా మలిచి ప్రజలను చైతన్య పరచిన మహాకవి శ్రీశ్రీ అని అన్నారు.. అంతేకాక ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం.. నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరమనత్వం అంటూ శ్రీశ్రీ తన కలం ద్వారా బయటకు పెట్టారన్నారు..తెలుగు కవిత్వంలో ఒక ప్రభంజనం, ఒక శతాబ్దకాలపు అభ్యుదయం శ్రీశ్రీ జన్మదినం అని కొనియాడారు.. కలం అసమానతలను చీల్చి చెండాడే హలం రాసి ప్రతి పదం సామాన్యులను ఉర్రూతలూగించిన జనపదం శ్రీశ్రీ అని అన్నారు. ఈలాంటి మారుమూల ప్రాంతంలో శ్రీశ్రీ గురించి ఆలోచించే విధంగా ఆయన జయంతిని జరుపుకోవడం ఏబివిపి కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు అని అన్నారు.. అనంతరం రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టుగా ఉపరాష్ట్రపతితో అవార్డును అందుకున్న ప్రముఖ పాత్రికేయులు కొమ్ము రామన్నను ఈ సందర్భంగా ఏబివిపి ఆధ్వర్యంలో సన్మానించి శ్రీశ్రీ జ్ఞాపికను అందించారు....ఈ కార్యక్రమంలో ఏబివిపి కార్యకర్తలు వినోద్, నాగరాజు, బసవరాజు, వెంకటేష్, గురుస్వామి, ఉసేని, నరేంద్ర, వీరేష్, తదితరులు పాల్గొన్నారు..

# బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి కిషోర్ కుమార్ బదిలీ

**బనగానపల్లెరూరల్, మే1, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్న కిషోర్ కుమార్ బదిలీ అయ్యారు. ఈ మేరకు బుధవారం బనగానపల్లె బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఖాజా హుస్సేన్ సాహెబ్ మరియు కోవెలకుంట్ల జడ్జి అబ్దుల్ రహిమాన్‌ల ఆధ్వర్యంలో బదిలీ పై వెలుతున్న జడ్జి కిషోర్ కుమార్‌కు వీడ్కోలు పలుకుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ట్రెజరర్ రఘురామిరెడ్డి, సీనియర్ న్యాయవాది పరుశురామిరెడ్డి, యూసుఫ్ హుస్సేన్, ఏ.వెంకటేశ్వరరెడ్డి, అల్లావుద్దీన్ తదితర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఇంటి దొంగను పట్టుకున్నారు.....

## - దొంగతనానికి పాల్పడిన హోంగార్డుపై కేసు నమోదు చేసిన పోలీసులు



**ఆదోనిటౌన్, మే01, ప్రభాతవార్త;** ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడన్న సామెత మనకు గుర్తుండే ఉంటుంది. పోలీస్‌స్టేషన్ లో ఇధు నిర్వహించే ఓ హోం గార్డు వివిధ కేసుల్లో పట్టుబడిన నగదును తన తెలివితేటలతో దొంగలించి పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరిగేవాడు. ఈ విషయంపై పోలీసు అధికారుల దృష్టికి వెళ్లడంతో విచారణ చేపటట ఆ, హోంగార్డు ముసుగులో ఉంటూ దొంగతనానికి పాల్పడిన విషయం బయటపడింది. ఎట్టకేలకు ఆ హోంగార్డును పోలీసులు పట్టుకొని కటకటాల పాలు చేశారు. ఆదోని డీయస్పీ శివనారాయణస్వామి, ట్రైనీ డీయస్పీ ధీరజ్, సీఐ గోపీ బుధవారం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. ఆదోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న కె.మనోజ్‌కుమార్ అలియాస్ మనోజ్ ఆదోని పట్టణంలోని కార్వన్‌పేట. మనోజ్‌కుమార్ అనే వ్యక్తి పోలీస్ స్టేషన్ యొక్క ప్రాపర్టీ రూమ్ తాళాలను దొంగతనంగా దొంగలించి వాటి ద్వారా మారు (డూప్లికేట్ తాళాలు) తాళాలను తయారు చేయించుకుని వాటిని ఉపయోగించి స్టేషన్‌లో ఉన్న సిబ్బందిని మభ్య పెట్టి ఎవరికీ తెలియకుండా ప్రాపర్టీ రూమును ఓపెన్ చేసి లోపల బీరువా తాళాలు తెరిచి అందులో వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన నగదును విడతలవారీగా దొంగలించడం జరిగిందన్నారు. ఈ విధంగా మనోజ్‌కుమార్ స్టేషన్ యొక్క సీజ్ ప్రాపర్టీలో దొంగలించిన మొత్తం విలువ రూ.5,63,605గా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ విషయంపై సదరు వ్యక్తిపై పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నం. 73/2024 యూ/ఎస్ 454-380 ఐపీసీ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టణంలోని రైల్వేగేట్ వద్ద మనోజ్‌కుమార్‌ని అదుపులోకి తీసుకొని విచారించగా అతడు చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడన్నారు. అతని నుంచి పోలీస్‌స్టేషన్‌లో దొంగలించబడిన మొత్తంలో రూ.3,00,050 స్వాఈనం చేసుకున్నామన్నారు. మిగిలిన సొమ్మును అతడు తన పెద్ద అన్న కళ్యాణ్‌కు ఇచ్చినట్లు నేరం అంగీకరించాడన్నారు. మనోజ్‌కుమార్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. నేరం చేసిన వారు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తేలేదని, చట్టానికి ఎవరూ అతీథులు కారని డీయస్పీ తెలిపారు.